# 19

# శక్తిని పునరుద్ధరించుట

## (ఫిలిప్పీయులకు 4:21-23)

కొద్దికాలము క్రిందట అర్కన్‌సస్ ఉరుములతో బలమైన ఈదురు గాలులతో కూడిన గాలివానను ఎదుర్కొన్నది. ఈ గాలివాన అనేక చెట్లను మా పెరటిలోని ఆక్రోటుకాయ చెట్టును మరియు కొన్ని విద్యుత్తు స్తంభాలను కూడ కూల్చివేసింది. మా ఇంటిలో కూడ కొన్ని గంటల పాటు కరెంటు పోగా; కొన్ని ప్రాంతాలలో కొన్ని రోజులు కూడ కరెంటు రాలేదు. గాలివాన ముగిసిన తరవాత దాదాపు అన్ని రహదారుల విద్యుత్తు కంపెనినుండి విద్యుత్తును తిరిగి పునరుద్ధీకరించడానికి ట్రక్కులు వచ్చాయి. మన జీవితాలలో అనేకులు "గాలివానను" – వ్యక్తిగతమైన గలివాన, భావోద్వేగాల గాలివానను, గాయాలతో గాలివానను అనుభవించేయుంటారు. ప్రతిఫలముగా, వారి యొక్క "శక్తి" (విద్యుత్తు) "తీసివేయ బడిందని" అనుకుంటారు. కొందరు కూర్చొని రెప్పవేయకుండా ఆకాశంలోనికి చూస్తుంటారు. కొందరు కృంగిన హృదయం కలిగనవారు, నిరుత్సాహపరచబడి, నిరాశాపరులై యుందురు. వీరికి వీరి శక్తి (విద్యుత్తు) పునరుద్దరించవలసియుంది.

### ఆజ్ఞల ద్వారా శక్తి (ఫిలిప్పీ పత్రికలోని ప్రధానాంశాలు)[1]

శక్తిని గూర్చి చెప్పుటకు ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రిక అనేక విషయాలను కలిగియుంది. 2వ అధ్యాయములో, పౌలు "మీలో కార్యసిద్ధి కలుగజేయువాడు దేవుడే" అని చెప్పాడు (13 వచనం). "కార్యసిద్ధి" అనునది *energy* (శక్తి) అను ఇంగ్లీష్ పదమును పొందిన గ్రీకు పదమునుండి తర్జుమా చేయబడింది. దేవుడు మనలను శక్తిమంతులను చేయును! 3వ అధ్యాయములో పౌలు ప్రభువు "సమస్తమును తనకు లోపరచుకొనజాలిన *శక్తిని* బట్టి ఆయన మన దీనశరీరమును … తన మహిమగల శరీరమునకు సమరూపము గలదానిగా మార్చును" అని చెప్పాడు (21 వచనం; నొక్కి చెప్పింది నాది). 4వ అధ్యాయములో పౌలు "నన్ను *బలపరచువానియందే* నేను సమస్తమును చేయగలను" (13 వచనం; నొక్కి చెప్పింది నాది) అని ప్రకటించుకొన్నాడు. "బలపరచు" అను అర్థమిచ్చిన గ్రీకు పదమునుండే "డైనమైట్" అను పదము వచ్చెను!

ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రికలోని దైవ సూత్రాలను మన జీవితములోని భాగముగాను, మనము ఏమైయున్నామో దాని భాగముగాను చేసుకొనుట ద్వారా మన జీవితములో "శక్తిని" "పునరుద్ధీకరించు" మార్గమైయుంది. మీరు ఈ పత్రిక యొక్క సూత్రాలను గనుక ఆచరణలో పెట్టకుండినట్టయితే మనము ఈ పుస్తకమునకు కేటాయించిన సమయము వృథా చేయబడినది.

> … శక్తిగల వాక్యమును సాత్వికముతో అంగీకరించుడి. మీరు వినువారు మాత్రమైయుండి మిమ్మును మీరు మోసపుచ్చుకొనకుండ, వాక్య ప్రకారము ప్రవర్తించువారునైయుండుడి.

ఎవడైనను వాక్యమును వినువాడైయుండి దానిప్రకారము ప్రవర్తింపనివాడైతే, వాడు అద్దములో తన సహజముఖమును చూచుకొను మనుష్యుని పోలియున్నాడు. వాడు తన్ను చూచుకొని అవతలికిపోయి తానెట్టివాడో వెంటనే మరచిపోవును కదా అయితే స్వాతంత్ర్యమునిచ్చు సంపూర్ణమైన నియమములో తేరి చూచి నిలకడగా ఉండువాడెవడో వాడు విని మరచువాడు కాక, క్రియను చేయువాడైయుండి తన క్రియలో ధన్యుడగును (యాకోబు 1:21-25).

ఈ పత్రిక విస్తృతంగా పునస్సమీక్షించుటకు స్థలం అనుమతించనందున, ఈ పరంపరలోని చర్చనీయాంశమును తెలుసుకొనుటకు కొంత సమయము తీసుకొందాం: "*ఆనందదాయకమైన* క్రైస్తవ్యం." మరలా మరలా అపొస్తలుడైన పౌలు మనలను "ఆనందించుడని" చెప్పెను (ఫిలిప్పీయులకు 3:1; 4:4). యిక్కడ సూచించబడిన "ఆనందము" కేవలము *"క్రీస్తునందు"* మాత్రమే కనుగొనబడును (4:7, 19 చూడు; నొక్కి చెప్పింది నాది). ఈ పాఠము చదువుటలో పాలుపంచుకొనేవారందరు క్రీస్తులోనికి బాప్తిస్మము పొందియున్నారని (రోమీయులకు 6:3, 4; గలతీయులకు 3:27) మరియు ఇప్పుడాయన యెడల విశ్వాసము కలిగియున్నారని నేను ప్రార్థించుచున్నాను (మత్తయి 16:24). శక్తిగల ఈ చిన్న పత్రికలో ఇవ్వబడిన సూచనలను గైకొనుటరా ద్వారా ఆయనను అనుసరించటకు మీరు ఒక మంచి విధానాన్ని ప్రారంభించవచ్చు!

## ప్రజల ద్వారా శక్తి

మీరు కేవలము ఈ పాఠము చదువుట మాత్రమే కాకుండ, ఈ పత్రికలోని దేవుని ఆజ్ఞలను అంగీకరించారని - మరియు శక్తి పూర్ణులైనారని నేను అనుకొనుచున్నాను. ఏది ఏమైనప్పటికి మనము దీనిగుండా పూర్తిగా వెళ్ళియుండలేదు. 4:19, 20లో పౌలు ఈ ముగింపునకు చేరుకొన్నాడు: "కాగా దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తు యేసునందు మహిమలో మీ ప్రతి అవసరమును తీర్చును. మన తండ్రియైన దేవునికి మహిమకలుగును గాక. ఆమేన్." ముగించుటకు అది మంచి సమయముగా కనిపించుచున్నది, కానీ పౌలు యింకను కొన్ని సంగతులను చెప్పవలసినవాడైయున్నాడు. చివరి మూడు వచనాలు పౌలు "తరువాత రాసినవిగా" మనం ఆలోచించవచ్చు.

20వ వచనము తరువాత పౌలు పెన్ను తీసుకొని తను సొంతముగా చివరి వచనాలను వ్రాసియుండవచ్చునని కొందరు అనుకొనుచున్నారు. ఆయన థెస్సలొనికయులకు వ్రాసిన రెండవ పత్రిక చివరి భాగంలో, "పౌలను నేను నా చేవ్రాతతో వందనమని వ్రాయుచున్నాను; ప్రతి పత్రికయందును అదే గురుతు, నేను వ్రాయుట ఈలాగే" (2 థెస్సలొనీకయులకు 3:17; గలతీయులకు 6:11; కొలొస్సయులకు 4:18 చూడు). Charles Swindoll యిలా అంటున్నాడు, "నెరసిన జుట్టు కలిగిన అపొస్తలుడు సంకెళ్ళను కలిగన తన చేతులను ఎపఫ్రొదితు మీద ఉంచి, చేతితో వ్రాయు సాధనమును తీసుకొని ... మరియు ఈ చివరి మాటలను తన యొక్క సొంత వ్రేళ్ళతో కూర్చుటను నేను ఊహించగలను:"[2]

ప్రతి పరిశుద్ధునికి క్రీస్తుయేసునందు వందనములు చెప్పుడి. నాతోకూడ ఉన్న సహోదరులందరు మీకు వందనముల చెప్పుచున్నారు. పరిశుద్ధులందరును ముఖ్యముగా కైసరు ఇంటివారిలో ఉన్న పరిశుద్ధులును మీకు వందనములు చెప్పుచున్నారు.

ప్రభువైన యేసుక్రీస్తు కృప మీ ఆత్మతో ఉండును గాక (ఫిలిప్పీయులకు 4:21-23).

పౌలు ఈ మాటలను తన సొంత చేతులతో వ్రాసియున్నాడో లేదో మనకు ఖచ్చితముగా తెలియదు, కానీ ఒక్క విషయము చాలా స్పష్టమైనది: ఆయన తనకు ప్రియులైన వారిపై దృష్టిని సారించకుండా ఆయన తన పత్రికను ముగించదలచుకొనలేదు. ఒక విధముగా దేవుడు "ఆత్మీయ శక్తిని పునరుద్ధీకరించుటకు" సహాయపడేదేలాగనగా, ప్రజల ద్వారానే.

**ప్రతి పరిశుద్ధుడు**

21వ వచనము "ప్రతి పరిశుద్ధునికి క్రీస్తుయేసునందు వందనములు చెప్పుడి" అని ప్రారంభమౌతుంది. ఇంతకు ముందు సూచించిన ప్రకారము "పరిశుద్ధుడు" అనగా "పవిత్రమైనవారు" లేదా "ప్రత్యేకపరచినవారు"; యిది ప్రతి క్రైస్తవునికి అన్వయించబడిన పదవి (పేరు) (1 కొరింథీయులకు 1:2; ఫిలిప్పీయులకు 1:1 చూడు). "అయినప్పటికి ఈ పదము పరిశుద్ధమైన జీవితముకొరకు ఉన్నతమైన ఆధిక్యతలను మరియు బాధ్యతలను గూర్చి నిరంతరము జ్ఞాపకము చేయుచున్నది."[3] పౌలు ఈ పత్రికను, "ఫిలిప్పీలో ఉన్న క్రీస్తు యేసునందలి ప్రతి పరిశుద్ధులకు" వ్రాశాడు (1:1). ఇప్పుడు, ముగింపులో వారిలో ప్రతి ఒక్కరికి వ్యక్తిగతముగా వందనమును పంపియున్నాడు.

"ప్రతి పరిశుద్ధునికి వందనములు చెప్పుడని" ఆయన ఎవరిని కోరాడు? ఈ మాటలు ఫిలిప్పీ సంఘమునందున్న ప్రతి సభ్యుని ఉద్దేశించి చెప్పియుండవచ్చు; వాటి యొక్క అర్థము "ఒకరికి ఒకరు వందనములు" తెలుపుకొనుమని అర్థమైయుండవచ్చు. రొమోనియాలో ఉన్న నా కుమార్తె మరియు వారి కుటుంబమునకు వ్రాసేటప్పుడు, నేను తరచూ వారిని నా కొరకు "ఒకరినొకరు హత్తుకొనుడని" చెప్పెదను. ఏదిఏమైనప్పటికి, ప్రారంభ వచనాలలో పౌలు సంఘ పెద్దలను జ్ఞాపకము చేసియున్నాడు కాబట్టి (1:1), బహుశ ఆయన ఆ సంఘ పెద్దలను యితర సభ్యులకు తన వందనములను తెలుపుమని కోరియుండవచ్చు.

పౌలు తన పత్రిక ముగింపులో కొన్నిసార్లు కొన్ని పేర్ల జాబితాను చేర్చినట్లు ఈ పత్రిక ముగింపులో ఎందుకు ఎవరి పేర్లను చెప్పియుండలేదని కొందరు ఆశ్చర్యపోయారు (రోమీయులకు 16:3–15 చూడు). ఒక సంఘములో కొందరిని ఆయన ఎరిగియున్నప్పుడు పౌలు తప్పక ఈ విధముగా చేసియుండేవాడు, కానీ యిక్కడ ఆయనతో పాటు ఫిలిప్పీలో ఆరాధన చేసినవారందరిని ఆయన ఎరిగియున్నాడు. ఒకవేళ ఆయన ఆ విధముగా పేర్లను చెప్పుట మొదలు పెట్టినట్టయితే, ఎవరినైనా విడిచిపెట్టే ప్రమాదము ఉంది కాబట్టి బహుశ ఆయన అలా జ్ఞాపకము చేసియుండకపోవచ్చు. ఈ మధ్య కాలంలో నేను ఒక సంఘానికి లేఖను వ్రాసాను, అక్కడ నేనొక కుటుంబాన్ని ఎరిగియున్నాను, అందుకు నేను లేఖలో మాటను జతపరిచాను: "[ఆ కుటుంబం పేరును చెప్పి] హలో చెప్పండి," ఏదిఏమైనప్పటికి నేను ఎప్పుడైన ఓక్లహోమా మిడ్‌వెస్ట్ సిటిలోని ఈస్ట్‌సైడ్ చర్చికి వ్రాయవలసివస్తే నేను పేర్ల జాబితాను జతపరచుటకు సాహసించను. నేను ఆ సంఘంతో 40 సంవత్సరాలకు పైగా కలసిపనిచేసాను – మరియు పేర్ల జాబితాను చెప్పవలసివస్తే తప్పక కొంతమంది ప్రత్యేకమైనవారి పేర్లను విడిచిపెడతాను!

తరువాత పౌలు "నాతో కూడ ఉన్న సహోదరులందరు మీకు వందనములు చెప్పుచున్నారు" (ఫిలిప్పీయులకు 4:21బి) అని చెప్పాడు. "సహోదరులందరు" అనే మాట బహుశ రోమాలో ఆయనతో కూడ దేవుని సేవలో పాలుపొంపులు పొందినవారిని సూచించుచుండవచ్చు

– వారిలో తిమోతి (1:1) మరియు యితరులు కూడ ఉన్నారు (కొలొస్సయులకు 4:14; ఫిలేమోను 23, 24). (ఆ సమయములో తిమోతి రోమాలోయున్నాడని ఇంతకు మునుపే మనము యోచన చేసాము [ఫిలిప్పీయులకు 2:20], కానీ యితరులు కూడ ఫిలిప్పీలోయున్న సంఘమునకు వారి యొక్క శుభవచనాలు తెలుపాలని కోరుకొనియుండవచ్చు.)

దాని తరువాత పౌలు ఈ విధముగా వ్రాసాడు, "పరిశుద్ధులును మీకు వందనములు చెప్పుచున్నారు" (22ఎ వచనం). ఈ "పరిశుద్ధులు" బహుశ రోమాలోని సంఘము యొక్క యితర సభ్యులైయుండవచ్చు. వందనములు మరియు క్రైస్తవ సహవాసము వెనుకకు ముందుకు ప్రవహించాలని పౌలు కోరుకున్నాడు.

**కొంతమంది పరిశుద్ధులు**

తరువాత పౌలు వందనములు తెలిపిన ఒక వర్గమును ప్రత్యేకపరచినాడు: "ముఖ్యముగా కైసరు ఇంటివారిలో ఉన్న పరిశుద్ధులును మీకు వందనములు చెప్పుచున్నారు" (22బి వచనం). "కైసరు" అనేది రోమా చక్రవర్తులందరికి ఒక హోదాయైయున్నది. యిక్కడ పౌలు సంబోధించిన కైసరు ఎవరనగా, క్రీ.శ. 54–68 మధ్య కాలములో రోమాను పరిపాలించిన నీరో. "కైసరు ఇంటివారు" అని చెప్పినప్పుడు పౌలు ఎవరిని తన మనస్సులో కలిగియున్నాడు? ఈ చిన్న వాక్యభాగము వేలకొలది ఊహలను రగిల్చినది మరియు అసంఖ్యాకమైన పేజీలకొలది ఆలోచనలకు తావునిచ్చినది.

మీరు "డేవిడ్ రోపర్ యొక్క ఇంటివారిని" గూర్చి మాట్లాడాలని వస్తే నా గూర్చి మరియు నా భార్యను గూర్చియని మీ అర్థము. (గతములో అయితే ఆ వాక్య భాగము నా ముగ్గురు కుమార్తెలు కూడ చేరియుండేవారు.) ఏది ఏమైనప్పటికి చాలామంది రచయితలు, "కైసరు ఇంటివారు" అనగా నీరో రక్తసంబంధికులని ఎత్తిచూపిరి, వారు కావాలనే వారిని చేర్చియుండలేదు. "సాధారణముగా వాడుటనుబట్టి, వీరు చక్రవర్తి యొక్క కుటుంబికులు గానీ లేదా సంబంధీకులు కాదు, కానీ ఆయన సభ యొక్క సేవకులని ఒక ఆధారము వివరించినది."[4]

మనము ఇంతకు ముందే గమనించిన ప్రకారం, నీరో యొక్క శ్రేష్ఠమైన సైన్యము ఎవరైతే పౌలుకు కాపలగాయున్నారో వారు క్రైస్తవ్యములోనికి మార్పుచెందియుండే అవకాశము కలదు (1:13 చూడు). ప్రారంభ సంఘములోని కొంతమంది రచయితలు, పౌలును చూచుటకు రోమా యొక్క అధికారులు వచ్చేవారని తలంచినారు.[5] చివరకు నీరో యొక్క భార్యకూడ క్రైస్తవురాలిగా మారిందనే చరిత్ర వ్యాపించియున్నది.[6] వాస్తవముగా కైసరు ఇంటవారిలోనుండి ఎవరు ప్రభువులోనికి మార్పుచెందినారో మనకు ఖచ్చితముగా తెలియదు, కాని, కుటుంబములోని ప్రతివాడు ఆయనను దర్శించి చివరకు, "ఎందుకు నీవు సంకెళ్ళలోయున్నావని" ఆశ్చర్యపడి యుండవచ్చు అనేది మాత్రమే ఖచ్చితము. ఈ విధంగా అందరు ఆయనను దర్శించుటవలన ఆయన వారికి ప్రభువును గూర్చి చెప్పే అవకాశం కల్పించినది. అందునుబట్టి వారిలో కొందరు మారుమనస్సు పొందారు (రోమీయులకు 1:16), వీరు తిరిగి ఈ సువార్తను చక్రవర్తి యొక్క సమక్షములోనికి తెచ్చియున్నారు.

పౌలు ఎందుకు ఈ విషయమును తన యొక్క పత్రికలో చేర్చియున్నాడు? ప్రపంచానికి కేంద్రబిందువులాంటిదైన రోమాలో సువార్త యొక్క శక్తిని తెలుసుకొనుట

వారికి ప్రోత్సాహకరముగా యుంటుందని బహుశ పౌలు అనుకొనియుండవచ్చు. చివరకు ఫిలిప్పీయుల సంఘములోని సభ్యులకును మరియు కైసరు ఇంటివారిలోని క్రైస్తవుల మధ్య సంబంధాలు కూడ యుండియుండవచ్చు. ఫిలిప్పీయనేది రోమా కాలని అని గుర్తించుకొనుడి. దీని యొక్క పౌరులు రోమా యుద్ధములో మంచి అనుభవము కలవారైయుండి వారి యొక్క దేశానికి ఫిలిప్పీ పౌరుల యొక్క సేవకుగాను ఖచ్చితముగా వారు ఫిలిప్పీలో భూభాగము పొందియుండవచ్చు. బహుశ వీరిలో కొంతమంది ఇంకను నీరో యొక్క దండువారితో సంబంధము కలిగియుండి క్రైస్తవులుగా మారియుండవచ్చు. 4:22లో "ముఖ్యముగా" అనే మాట, "కైసరు ఇంటివారిలోయున్న కైస్తవులు వారెంత కష్టమైన ప్రదేశములోయున్నారో మరియు వారి చుట్టూయున్న పరిస్థితులను గూర్చి ఫిలిప్పీయులు తెలుసుకోవాలని మరియు వారికొరకు ప్రార్థన చేయాలి, వారి యొక్క సహవాసమును కోరుకొనుచున్నట్టుగా ఫిలిప్పీయులు తెలుసుకోవాలని ఎత్తి చూపించినట్టుగా కనిపించుచున్నది ..."[7] అని Wilbur Fields సూచించాడు.

"కైసరు ఇంటివారు" అనే ఆసక్తికరమైన వాక్యభాగమును గూర్చి అడుగబడే ప్రశ్నలన్నింటినికి మనము సమాధానము చెప్పలేము, కాని ఆ "అక్రమాల గుహ"లోని సువార్త ప్రవేశించినది ఆలోచించుట అత్యాశ్చర్యము పడునటువంటి విషయము. రచయితలనుండి మరియు పండితులనుండి వ్యాఖ్యలు యొక్క నమూనా ఈ విధంగా ఉన్నాయి:

> అదే "పరిశుద్ధులు" కనుగొనబడియుండే ఒక చివరి జనసమూహము ... నీరో ఒక క్రూరుడు ఈయన పేరు దుష్ట ప్రవర్తన మరియు కఠినత్వానికి పర్యాయ పదము. దీనినిబట్టి ఆయన యొక్క "ఇంటివారేమై" యుంటారు, ఊహించుట కష్టమైన పనికాదు. అయినను సమస్త అంధకారము మరియు మూఢత్వము మరియు దుర్నీతి మధ్య సువార్త చొచ్చుకొనిపోయి వేరుపారి శ్రేష్ఠమైన ఫలములను ఫలించినది.[8]

> క్రీస్తు అవిశ్వాసపు కోటపై దండెత్తి దానిలోనికి ప్రవేశించెను – ఎక్కడైతే ఆయన పేరు ఉచ్చరింపకూడదో ఆ చోట క్రీస్తు ప్రభువుగా బహిరంగముగా చర్చించబడినాడు. మరియు అదంతయు కూడా నీరో యొక్క నాసికము క్రిందనే జరుగుచున్నది ... ![9]

> 100 శాతము రోమీయులుగా, కైసరియులుగా వారు సమస్తము సాదించుటకును, క్రైస్తవులుగా ఉండుటను కోల్పోవుటకు సమస్య కలదు. అయినా వారు క్రైస్తవులైయుండిరి. వారు విధానము కంటే సూత్రాన్ని, జీవముకంటే ప్రేమను, కైసరు కంటే క్రీస్తును గొప్పగా యెంచారు.[10]

> ఈ పరిశుద్ధులలో అనేకులకు రాజభక్తిని ప్రదర్శించుటయనేది రంగస్థలముగాను అడవి మృగముగాను, బాధగాను మరియు మరణంగా ఉంది. కాని ఫిలిప్పీలోని పరిశుద్ధులకి పంపిన ఈ వందన వచనమును బట్టి వారి యొక్క శాశ్వతపు జ్ఞాపకము వారి యొక్క హృదయంలో పదిలముగ భద్రము చేయబడింది ...[11]

వారు కైసరు ఇంటివారైయున్నారను వాస్తవమును బట్టి పొందవలసిన పాఠములు కలవు. దానిలో ఒకటి ఏమనగా అటవంటి వాతావరణములోగల ప్రజలకు సువార్త చేర్చగలిగినప్పుడు అది ఏ వాతావరణములో యున్న ప్రజలకైనా చేరగలదు. సువార్త శక్తివంతమైనది (రోమీయులకు 1:16)! బహుశ అనేకమందికి అవసరమైయున్న పాఠమేమనగా వారిని

దేవుడెక్కడ పెట్టినప్పటికిని వారు క్రైస్తవులుగా – విశ్వాసముగల క్రైస్తవులుగాయుండగలరని అనునది. ఎర్డమన్ ఈ విధముగా వ్యాఖ్యానించాడు,

> క్రీస్తు యొక్క శక్తి పై విజయము సాధించగలిగిన ఏ షరతులు లేవు. యితర పరిస్థితులవలే కొన్ని పరస్థితులలో ఆత్మీయ జీవితమనేది అంత సులభముగా వృద్ధి చెందదు; కాని విగ్రహారాధీకుడైన చక్రవర్తి సభలలో కూడ అది ఉద్భవించెను, మరియు అనుభవించబడును.
>
> కైసరు ఇంటియందు పరిశుద్ధులను కనుగొనుట ఆశ్చర్యకరమైయుండవచ్చు; అయినను అటువంటి చోటునే పరిశుద్ధులకు చాలా అవసరముగా ఉన్నదనేది సూచించదగినది ... ఎక్కడైతే ప్రపంచము దాని యొక్క నీచ స్థితిలో యున్నదో, అక్కడ సంఘము దాని యొక్క మేలైన దానియందు కలదు ...
>
> మరలా, కైసరు ఇంటవారు అసహజమైన ప్రభావమునకు కేంద్రబిందువులైయుండుట విశేషము. సార్వభౌమత్వము కలిగిన ఆ పట్టణములో రాజ భక్తి ప్రదర్శించుట ప్రజల సమూహము కంటెను క్రీస్తు నిమిత్తమైన భక్తి ఎక్కువ గొప్పది ...[12]

మీరు మీ సొంత "కైసరు ఇంటివారిలో" యుండియుండవచ్చును:

- ఎక్కడైతే దేవుడు మరియు ఆయన మార్గాలు గౌరవించబడలేదో ఆ కుటుంబములో.
- ఎక్కడైతే దేవుడు మరియు బైబిలు నేర్చుకొనుటకు ఎగతాళి చేయబడెనో ఆ సంస్థలో.
- క్రైస్తవ నియమయాలకు కఠిన శిక్ష విధించే ఉద్యోగములో.
- ప్రాపంచికను చుట్టుముట్టియున్న మిలటరి విభాగములో.
- "అనాచార" మత భావాలను శిక్షించే సమాజములో.
- కఠినత్వమును, భక్తిహీనతను ఒక మాదిరిగా పరిగణించే సంస్థలో.

మిమ్ములను మీరు పైన చెప్పబడిన పరిస్థితులలో కనుగొనియుంటే, "ఈ లోక మర్యాదను అనుసరింపక, ... మీ మనుస్సుమారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి" (రోమీయులకు 12:2). మీకు సహకరించుటకు దేవునియందు నమ్మికయుంచుడి. ఇది సులువైనది కాదు – కానీ, దేవుని సహాయముతో మీరు "కైసరు ఇంటివారిలో పరిశుద్ధులుగా ఉండవచ్చు"!

**పరిశుద్ధులందరు**

ఫిలిప్పీయులకు 4:21, 22 విడిచిపెట్టుటకు ముందు, ఒకసారి ఆగి పౌలు చేత నమోదు చేయబడిన వారి యొక్క జాబితాను చూద్దాము. ఎంతటి అద్భుతమైన రూపక శబ్దమునకు వారు ప్రాతినిధ్యము వహించిరి, మొదట ఆయన సాధారణంగా సంఘములోని సభ్యులను "పరిశుద్ధులని" పిలిచాడు. తరువాత, "నాతో కూడ ఉన్న సహోదరులు" అని చెప్పిన ప్రకారం ఆయన సువార్తికులు, బోధకులు మరియు ఇతర నాయకులను సూచించాడు. చివరిగా, "కైసరు ఇంటివారిలో" కూడ పరిశుద్ధులు కలరు! ప్రభువు యొక్క శరీరము జనములచే – అన్ని విధములైన జనములచే కట్టబడింది – మరియు మనము ఒకరినుండి ఒకరము

బలపరచబడుదుము. "ఒక్క శరీరములో మనకు అనేక అవయవములుండినను, ఈ అవయవము లన్నిటికిని ఒక్కటే పని యేలాగు ఉండదో, ఆలాగే అనేకులమైన మనము క్రీస్తుతో ఒక్క శరీరముగా ఉండి, ఒకనికొకరము ప్రత్యేకముగా అవయవములమై యున్నాము" (రోమీయులకు 12:5); "కాబట్టి సమాధానము, పరస్పర క్షేమాభివృద్ధిని కలుగజేయువాటినే ఆసక్తితో అనుసరింతము" (రోమీయులకు 14:19).

**ఒక వ్యక్తి ద్వారా శక్తి (4:23)**

ఫిలిప్పీ పత్రికలో ఒక వచనము మిగిలియుంది: 23వ వచనములోని దీవెన. మనము ఒక్క నిమిషము దీనిని పరిశీలించవలెను; ఎందుకనగా ఇది "ఈ పత్రికయంతటికి కిరీటముగా ఉన్నది."[13] పౌలు దినములలో సంక్షిప్త "వీడ్కోలు" మాటలతో ఉత్తరమును ముగించుట వాడుక, కానీ అపొస్తలుడు తన పత్రికను దీవెన వచనముతో, ఆయన పాఠకుల కొరకు ప్రార్థనతో ముగించాడు. పదప్రయోగము అనేక విధాలుగాయున్నను, అభిమానం ప్రాథమికముగా అదే విధముగా యున్నది: "ప్రభువైన యేసుక్రీస్తు కృప మీ ఆత్మతో ఉండునుగాక" (23 వచనం).

**"కృప"**

పౌలు ఫిలిప్పీయులకు "ప్రభువగు యేసుక్రీస్తు నుండియు మీకు కృపయు … కలుగును గాక" (1:2) అని లేఖను ప్రారంభించాడు. రానున్న వాక్యభాగాలలో ఆయన అనేక అంశాలను చూచాడు; కానీ ముగింపునకు చేరుకున్నప్పుడు ఆయన యింకను క్రీస్తు యొక్క కృప (ఆయన యొక్క అద్భుతమైన, పోల్చలేని దయ) వారి యొక్క జీవితాలను దీవించునని ప్రార్థన చేస్తున్నాడు.[14]

KJV 4:23లో "మీతో కూడ యుండును" అని కలిగియుంది, కానీ చేవ్రాత ప్రతిలో "మీ ఆత్మతో యుండను గాక" అనుదానికి అనుకూలముగాయున్నది. ఏ తర్జుమా ఉపయోగించినను, అర్థమనేది ప్రాథమికముగా ఒకే విధముగాయున్నది. ఈ సందర్భములో "ఆత్మ"యనేది, "మనిషి యొక్క ఒక భాగానికి చెందిన వేరొక భాగాన్ని త్రోసివేసినదిగా సూచించబడలేదు, కాని వ్యక్తి యొక్క అంతర భాగమును చూడగల ఒక మనుష్యుని యొక్క వ్యక్తిత్వమును సూచించుచున్నది [గలతీయులకు 6:18; 2 తిమోతి 4:22; ఫిలేమోను 25 చూడు]."[15] "ఆత్మ"యనే మాటను ఉపయోగించుటలో ఏదైనా ప్రాముఖ్యమైన అర్థము ఉంటే, అది, ఒక వ్యక్తి యొక్క *ఆత్మ* అనేది ప్రాముఖ్యమైనదని నొక్కి చెప్పుటకై యుండవచ్చు. కృపవలన ఎక్కువగా లబ్ధిపొందేదనగా ఈ ఆత్మయే.

**"ప్రభువైన యేసుక్రీస్తు"**

23వ వచనము యొక్క అతి ప్రాముఖ్యమైన భాగమేదనగా, "ప్రభువైన యేసుక్రీస్తు." "కైసరుకంటే కూడ గొప్పవాడు కలడు. పౌలుతో కూడ చెర నివాసమును పంచుకొనినవాడు. పౌలు ఫిలిప్పీయులకు వ్రాసిన చివరి మాటలలో మాట్లాడినది ఆయన గూర్చియే."[16] మరల అపొస్తలుని యొక్క కన్నులు ఆయన ప్రేమించిన యేసు పై కేంద్రీకృతమైనవి.

ఇక్కడ గమనించవలసిన ఒక సామెత కలదు.[17] ఒకసారి ఒక పరిపాలకుడు ఒక

పట్టణమును దర్శించవలసినవాడైయున్నాడు. ఆ పట్టణము యొక్క అధికారులకు ఆ సింహాసనపు గదిని సిద్ధపరచు బాధ్యత యివ్వబడినది. ఆయన ఎప్పుడు ఆ ప్రదేశమును దర్శించియుండలేదు కాబట్టి, సింహాసనపు గది సమావేశపు మందిరముగా మార్చబడింది. ప్రతిబంధమైన ఆ పాలకుడు దర్శించుటను గూర్చి అధికారులకు తెలిసినప్పుడు వారు ఆ గదిని తిరగి సంహాసనపు గదిగా మార్చుటకు వెంటనే పని మనుష్యులను నియమించిరి. తరువాత సింహాసనమెక్కడున్నదో వారికి తెలియదని గ్రహించిరి! వారు అన్ని చోట్ల తీవ్రముగా వెతకిన తరువాత చివరకు ఆ పాలకుడు వచ్చే కొద్దిసేపటికి ముందు ఒక చీకటి సామాన్ల గదిలో దానిని కనుగొనిరి. వారి యొక్క అనుభవము కలవరపెట్టేదిగా మరియు అవమానము కలిగించేదిగాయుంది, కానీ నన్ను ప్రమాదకరమైన మరియు నరకము వంటి ఒక పరిస్థితిని గూర్చి చెప్పనీయండి: కొందరు "యేసు యొక్క సింహాసనమును నియమిత స్థానమునుండి తప్పించిరి!" వారాయనను విధేయతతో మరియు నమ్మకము ద్వారా (హెబ్రీయులకు 5:8, 9; మార్కు 16:15, 16),"రాజులకు రాజుగా" కిరీటముతో అలంకరించియుండలేదు (ప్రకటన 19:16) లేదా వారు తమ జీవితమునుండి ఆయనను పాలకునిగా తొలగించిరి (ప్రకటన 1:5). పౌలు యేసును తన హృదయ సింహాసనమున యుంచుకొనియున్నాడు: పౌలు "ప్రభువైన యేసుక్రీస్తు"గా ఆయనను గుర్తించియున్నాడు.

**"ఆమెన్"**

KJV "ఆమెన్" అనే దీవెన వచనముతో ముగించుచున్నది. ఈ మాట అనేకమంది ఆధునిక పుస్తకముల సంపాదికులచే విడిచిపెట్టబడినది; Gerald Hawthorne ప్రకారము, "దీని కొరకైన సాక్ష్యము చాలా బలముగా ఉంది."[18] "ఏ విధముచేతనైనా, ఫిలిప్పీ సంఘము కొరకు చేసిన ప్రార్థనకు తగిన జవాబుగా ఉన్నది – మరియు ప్రతి యుగములలోను, ప్రతి స్థలమందు ఉన్న యేసుక్రీస్తు సంఘముకొరకు కూడ."[19] ముగింపు "ఆమెన్‌తో" పౌలు తను చెప్పిన సత్యమును రూఢిగా చెప్పుచున్నాడు. మరియు సంఘము వారు విన్న దీవెనలోని దేవునియొక్క వాగ్దానమునకు "అవును" అని ప్రతిస్పందనను తెలియచేసారు.[20]

## ముగింపు

ఫిలిప్పీయులకు పౌలు వ్రాసిన పత్రిక ముగిసినది. ఆయన లేఖను చెప్పి వ్రాయుంచుట ఆపివేసియుండవచ్చు – ఒకవేళ ఆయనే ఆఖరి వచనాలను తన చేతులతో వ్రాసియుంటే – ఆయన తన వ్రాయుసాధనము క్రింద పెట్టివేసియుండవచ్చు. సిరా అయిపోతుండగానే, పౌలు ఎపఫ్రొదితుకు చివరి సూచనలను మరియు ఈ లేఖ ఎవరికి ఇవ్వాలనే విషయాలలో మార్గ దర్శకాలను ఇచ్చియుండవచ్చు. అంతేకాకుండా, ఎపఫ్రొదితు యొక్క క్షేమకరమైన ప్రయాణం కొరకు తప్పక పరలోకానికి ప్రార్థన పంపియుండవచ్చు. వ్రాచిన కాగితపు చుట్టను చుట్టి, తన సహ పనివానికి ఇచ్చి అతనిని కౌగిలించు కొనియుండవచ్చు (అపొస్తలుల కార్యములు 20:36, 37 వర్ణించిన దానివలే మనము ఒక దృశ్యమును చిత్రీకరించియుండవచ్చు). ఒక దృఢ సంకల్పం కలిగిన సేవకుడు దూరముగా కనిపించకుండ పోతున్నట్టు మనము ఊహించుకొనునప్పుడు, మనము కూడా ఇక సెలవు తీసుకొనుటకు సమయమిది. CEV ఈ పత్రికను ఈ మాటలతో ముగిస్తుంది: "మన ప్రభువైన యేసు క్రీస్తు మీయెడల దయను

కలిగి మీ జీవితములను దీవించాలని నేను ప్రార్థన చేస్తున్నాను." మీ అందరి కొరకు నా ప్రార్థన కూడ అదే. మీకు మీ హృదయములో "శక్తిని" పునరుద్దరించాలని అనుకొంటే, శక్తితో నిండిన ఈ చిన్న పత్రికను చదువుట మీకు సహకరించునని నేను అనుకొనుచున్నాను. దేవుడు మిమ్మును దీవించుగాక.

---

సూచనలు

[1]పాఠము యొక్క ఈ భాగము ఈ పుస్తకమును పునః పరీక్షించే అవకాశాన్ని కూడ కలిగియుంది. మీరు చాలా లోతైన పునః పరీక్ష చేయవచ్చు. [2]Charles R. Swindoll, *Laugh Again* (Dallas: Word Publishing, 1992), 237. [3]Charles R. Erdman, *The Epistle of Paul to the Philippians* (Grand Rapids, Mich.: Baker Book House, 1983), 152. [4]William F. Arndt and F. Wilbur Gingrich, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature*, 4th ed., rev. and aug. (Chicago: University of Chicago Press, 1957), 560. [5]Earl F. Palmer, *Integrity in a World of Pretense: Insights from the Book of Philippians* (Downers Grove, Ill.: InterVarsity Press, 1992), 176-77. [6]Swindoll, 235. See Wendell Winkler, "Christian Fellowship; God Will Provide; Saints in Caesar's Household; Salutations and the Benediction," *A Homiletic Commentary on the Book of Philippians,* ed. Garland Elkins and Thomas B. Warren (Memphis: Getwell church of Christ, 1987), 289-90. [7]Wilbur Fields, *Philippians-Colossians-Philemon*, Bible Study Textbook Series (Joplin, Mo.: College Press, 1969), 112. [8]Erdman, 153. [9]Swindoll, 235. [10]Carroll Simcox, *They Met at Philippi* (New York: Oxford University Press, 1958), 158.

[11]Erdman, 154. [12]Ibid., 153-54. [13]Ralph P. Martin, *The Epistle of Paul to the Philippians*, rev. ed., Tyndale New Testament Commentaries, ed. R. V. G. Tasker (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1987), 187. [14]"Amazing Grace" అనే John Newton's లోని పాటలోని మాటలను చదవడానికి ఆగవచ్చు. వీలైతే మీరు మీ శ్రోతలతో పాట పాడించవచ్చు. [15]Richard B. Gaffin, notes on Philippians, *The NIV Study Bible*, ed. Kenneth Barker (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1985), 1810. [16]Palmer, 177. [17]Maxie D. Dunnamనుండి తీసుకొనబడింది, *Galatians, Ephesians, Philippians, Colossians, Philemon*, The Communicator's Commentary series, ed. Lloyd J. Ogilvie (Waco, Tex.: Word Books, 1982), 275. [18]Gerald F. Hawthorne, *Word Biblical Commentary*, vol. 43, *Philippians*, ed. David A. Hubbard and Glenn W. Barker (Waco, Tex.: Word Books, 1983), 216. [19]Martin, 187. [20]Hawthorne, 216.